క్లుప్తంగా

ఎంపీటీసీలకు పాలన బాధ్యతలు ఇవ్వాలి

చిట్యాల: పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసినందున గ్రామాల అభివృద్ధి కొనసాగేందుకు ఎంపీటీసీలకు గ్రామ పంచాయతీల పాలన బాధ్యతలు అప్పగించాలని చిట్యాల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్దబోయిన సత్యయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీటీసీల పదవీ కాలం మరో ఆరునెలలకు పైగా ఉన్నందున గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీలకు గ్రామ పరిపాలన అవకాశం ఇవ్వాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున పలు కాలనీల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ డి.శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ రోడ్డు, షంషేనగర్, రెహమత్‌నగర్, మదీనాకాలనీ, భారత్‌గ్యాస్, మహిళా ప్రాంగణం, రామ్‌నగర్, పద్మావతికాలనీ, క్రాంతినగర్, ప్రకాశంబజార్, మాన్యంచెల్క ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

బాధ్యతల స్వీకరణ


ఎస్ఐ డి.రాజు, తిప్పర్తి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి ఎస్ఐగా డి.రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎన్.ధర్మా నల్ల గొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కట్టంగూరు నుంచి డి.రాజు బదిలీపై వచ్చారు.

మాదిగ జేఏసీ యూత్ అధ్యక్షుడిగా జంగయ్య

మర్రిగూడ: తెలంగాణ మాదిగ జేఏసీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన నడిమింటి జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు నక్క మహేష్ ముఖ్య అతిథిగా హాజరై జంగయ్యకు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు జోగు గణేష్, నడిమింటి రవి, విజయ్, జిల్లా స్వామి, రమేష్, శ్రీకాంత్, లింగస్వామి, శివ, సలీం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిపై విమర్శలు తగవు

నకిరేకల్ : రాష్ట్ర ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌లు తప్పుడు ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ నేత దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు మాసాల కూడా పూర్తి కాకముందే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఆయన వెంట యూసఫ్, యాదగిరి, వంటెపాక నక్షత్ తదితరులు ఉన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

మునుగోడు: ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతిని బుధవారం మునుగోడులో అఖిల పక్ష పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాలిగ యాదయ్య, మాదగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్, బూడిద లింగయ్య యాదవ్, ఎండీ అన్వర్, పందుల మల్లేష్, భీమనపల్లి సైదులు, గోపగోని పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు..
కట్టంగూర్: మండలంలోని కల్మెర గ్రామ మాజీ సర్పంచ్ గుంటకండ్ల సత్తిరెడ్డి 17వ వర్ధంతిని బుధవారం ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. సత్తిరెడ్డి విగ్రహానికి సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ నాగోజు వెంకటాచారి, గుంటకండ్ల కమలమ్మ, మధుసూదన్‌రెడ్డి, తోటకూరి యాదయ్య, తండు గిరిబాబు, యాట సుధాకర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, చంద్రయ్య, మారయ్య, సైదులు, బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఓటు దరఖాస్తులపై సమీక్ష

మర్రిగూడ: ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. ఎలక్షన్ డీటీ ఏలూరు దీపక్, డీటీ జూటూరు తారకరామన్, ఆర్ఐ బషీర్అలీ, సిబ్బంది రమేష్, రవి, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్‌లో నిర్వహించిన చర్చా వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణ అభివృద్ధిపై స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన చర్చా వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో నకిరేకల్ పట్టణ అభివృద్ధికి రూ.130 కోట్లు తెచ్చామని గత పాలకులు ప్రకటించారని.. కానీ చర్చావేదికలో తెలిపిన ప్రకారం రూ.40 కోట్లు అభివృద్ధి కోసం ఖర్చు చేసినట్లు చెబుతున్నారన్నారు. వాటిపై అధికారులు నివేదిక తయారు చేసి సమర్పించాలన్నారు. పట్టణ అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ చర్చా వేదికలో ప్రముఖల సలహాలు స్వీకరించి ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ చర్చావేదికలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సీఐ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల సుకన్య, గడ్డం స్వామి, యాసారం లక్ష్మీవెంకన్న, బానోతు వెంకన్న, డాక్టర్ వీరబ్రహ్మం, వివిధ పార్టీల, సంఘాల నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, నకిరేకంటి ఏసుపాదం, సకినాల రవి, యల్లపురెడ్డి సైదిరెడ్డి, యాతాకుల అంజయ్య, కాశీరాం, రాచకొండ వెంకట్‌గౌడ్, కొండ జానయ్యగౌడ్, మాచర్ల సైదులు, బ్రహ్మదేవర రమేష్, ఉప్పల రమేష్, వీరవెల్లి రఘునాథ్, సీతారాములు, చిలుకూరి లక్ష్మీనర్సయ్య, దుస్స సత్యనారాయణ, వెంకటేషం పాల్గొన్నారు.

చౌరస్తా రింగ్ తగ్గించాలి
నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న రింగ్ చౌరస్తాను తగ్గించి ట్రాఫిక్ సమస్య నివారించాలని చర్చా వేదికలో మెజార్టీ ప్రజలు తమ అభిప్రాయం వెల్లడించారు. తిప్పర్తి, మూసీ, కడపర్తి రోడ్లను వెడల్పు చేసి మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. పట్టణంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు ఒకే సముదాయంలో ఉండేలా నిర్మించాలని సూచించారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరిగేలా పాత ఆర్‌అండ్‌బీ బంగ్లా స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని సూచించారు. ప్రయాణికులకు బస్టాండ్‌లో మెరుగైన వసతులు కల్పించాలనికోరారు.

ప్రాజెక్టును త్వరలో ప్రారంభిస్తాం


నార్కట్‌పల్లి: గోపలాయపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి: రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బి వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే పదేళ్ల తరువాత ప్రసుత్తం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రాజెక్టును త్వరలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గోపాలయపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియనుండడంతో వారిని ఎమ్మెల్యే సన్మానించారు. సర్పంచ్ గోసుల భద్రాచలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గుండగోని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, ఉప సర్పంచ్ యాట సైదులు, యాదయ్య, నర్సిరెడ్డి, గణేశ్, మచ్చ నరేష్, గోవర్ధన్, వేణు, జితేందర్‌రెడ్డి, దేశగాని వెంకన్న, గోపాల్, లింగస్వామి, కృష్ణయ్య, లక్ష్మణ్, ఆంజనేయులు, కోటేష్, అంజి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు వినతి
బైండ్ల కులస్తులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడంతోపాటు ఆరు గ్యారంటీ పథకాల్లో అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే వీరేశంకు తెలంగాణ రాష్ట్ర బైండ్ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చినపాక భీమయ్య, నర్సింహ, దేవయ్య, రమేష్, రామచంద్రు, రమేష్, సందీప్, లింగస్వామి ఉన్నారు.

కట్టంగూర్ : ముత్యాలమ్మగూడెం జీపీ పరిధి సవ్వళ్ల గూడెంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, సాగర్, శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ లింగస్వామి పాల్గొన్నారు.

సమాజానికి మంచి చేసేవారికి అండగా ఉంటా

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



చండూరు : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి జ్ఞాపిక బహూకరిస్తున్న కోడి శ్రీనివాసులు

చండూరు: సమాజానికి ఎవరు మంచి చేసినా అండగా ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చండూరు గాంధీజీ విద్యాలయంలో జరిగిన 44వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన చిన్నతనంలో ఊరిలో క్లాస్ రూమ్‌లు లేక చెట్ల కిందనే చదువుకున్నామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించాలన్నారు. డీఈఓ భిక్షపతి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, తహసీల్దారు రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, విద్యాసంస్థల కరెస్పాండెంట్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ
చండూరు: సాహితీ మేఖల 90 సంవత్సరాల వేడుకల సందర్భంగా సాహితీ మేఖల సంస్థ నిర్వాహకులు ముద్రించిన కరపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో చండూరు సాహితీ మేఖల వ్యవహర్త మంచుకొండ చిన భిక్షమయ్య, మద్దోజు సుధీర్ బాబు, గంగాధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి
మర్రిగూడ: ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైతే తన సొంత నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ శివస్వరూపరాణి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ జి.వెంకటేశ్వర్‌రావు, ఎంఈఓ గురువారావు, సీడీపీఓ లావణ్యకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మిర్యాల పద్మ, ముమ్మడి యశోద, ఎస్ఎంసీ చైర్మన్ పందుల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మునుగోడు: మండలంలోని సింగారం గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం ఆ గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష భూమి పూజ చేశారు. ఉప సర్పంచ్ వట్టి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు, మాజీ సర్పంచ్ జిల్లా వెంకటేష్, కట్టముల్ల నారాయణరెడ్డి, కోడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్‌కు కైలాస్ నేత దరఖాస్తు


దరఖాస్తు అందజేస్తున్న కైలాస్ నేత

మునుగోడు: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరుతూ మునుగోడుకు చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత బుధవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కైలాస్ నేత మాట్లాడుతూ ఎంతో కాలంగా పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

నల్లగొండ: తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర డైరీని హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎంకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాద్య నాగేశ్వర్‌రావు, కొత్తకాపు శ్రీనివాస్‌రెడ్డి, బానోతు సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చలకాని
కేతేపల్లి: మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది, బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకన్నయాదవ్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. బొకే అందించి శాలువా కప్పి సన్మానించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ
కట్టంగూర్ : పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను బుధవారం హైదరాబాదులో పంచాయతీరాజ్ శాఖామంత్రి దనసరి అనసూర్య(సీతక్క) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చింతమల్ల చలపతి, ఉపాధ్యక్షులు బేరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుండాటి నర్సింహ, పోతెం వెంకటేశ్వర్లు, రాయపురం మహేష్, రాయల శ్రీనివాస్, పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెపాక సోమేష్ పాల్గొన్నారు.

బెల్టు షాపుల మూసివేతకు తీర్మానం


తీర్మాన పత్రం ఎంపీటీసీకి అందిస్తున్న గ్రామస్తులు

చండూరు : మండలంలోని కస్తాల గ్రామంలో బెల్ట్ షాపులు మూసివేయాలని ఆ గ్రామస్తులు బుధవారం తీర్మానం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో మద్యం అమ్మబోమని బెల్టు షాపుల యజమానులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ కట్ట భిక్షం, పంగా రామకృష్ణ, జాల రవీందర్‌రెడ్డి , బోనాల శ్రీనివాస్‌రెడ్డి, అంబిడి విష్ణువర్ధన్ రెడ్డి, గురజాల స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్: ముస్లిం, మైనార్టీల స్థితిగతులపై ఆర్థిక సర్వే నిర్వహించి వారి అభ్యున్నతి కోసం రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ ముస్లిం, మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యూసుఫ్ బుధవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో 80 శాతం మంది ముస్లింలు నిరుపేదలుగా ఉన్నారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బహుజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

క్రీడాకారుడికి అభినందనలు

నల్లగొండ టూటౌన్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 2వ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో నల్లగొండ పట్టణంలోని వినాయక హౌజింగ్ బోర్డుకు చెందిన షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా క్రీడాకారుడు ప్రణవ్ వివస్వాన్ గోల్డ్‌మెడల్ సాధించాడు. బుధవారం క్రీడాకారుడిని వినాయక హౌజింగ్ బోర్డు ప్రెసిడెంట్ ఐతగాని స్వామిగౌడ్, చింతరెడ్డి విజయేందర్‌రెడ్డి, కనకారావు అభినందించారు.

విద్యుత్ అక్రమ కనెక్షన్ తొలగింపు

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఓ రైతు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నాడన్న ఫిర్యాదు మేరకు బుధవారం విద్యుత్ ఎస్‌ఈలు చంద్రమోహన్, విద్యాసాగర్ విచారణ చేపట్టి విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. వారి వెంట విద్యుత్ ఏఈ రాజేష్, సిబ్బంది ఉన్నారు.


ఇన్సూరెన్స్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్ : మండలంలోని గార్లబాయిగూడెంకు చెందిన పర్వతం నర్సమ్మ ఇటీవల పాముకాటుతో మృతి చెందింది. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో ఆమెకు మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నార్కట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, మల్లారం సర్పంచ్ దాసరి సంజయ్, రేగట్టి మల్లికార్జున్‌రెడ్డి, వంగూరి సైదులు, గాదపాక కన్నయ్య పాల్గొన్నారు.

బహుమతుల పంపిణీ

రామగిరి(నల్లగొండ): దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరికృష్ణ జ్ఞాపకార్థం జనవరి 5వ తేదీన నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. 8,9,10వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1016, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్‌వివిఎస్.ప్రసాద్, ప్రిన్సిపాల్ మునావర్ అమీనా, సభ్యులు సురేష్, సోమశేఖర్, వెంకట్‌రెడ్డి, నర్సింగ్ శంకరయ్య, ఆది నారాయణ, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు సాధించిన విద్యార్థులు

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం


కనగల్ : దోరెపల్లి సర్పంచ్ యాదయ్యగౌడ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు


మర్రిగూడ: సరంపేటలో పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు


చిట్యాల : పేరేపల్లిలో పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నల్లగొండ రూరల్ : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని నల్లగొండ మండల జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ సుమన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లను సన్మానించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, మాధవ రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని సరంపేట, మర్రిగూడ సర్పంచ్‌లు వెనమల్ల వెంకటమ్మమధుకర్, నల్ల యాదయ్యలతోపాటు పాలకవర్గ సభ్యులు ఆయా గ్రామస్తులు బుధవారం శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ యూసుఫ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉప సర్పంచ్ జెల్లాకుల సైదులు, వార్డు మెంబర్లు రాజేందర్‌రెడ్డి, దామెర పాపయ్య, రామస్వామి, సిలివేరు రఘు, వట్టికోటి శేఖర్, వెంకటంపేట నర్సింహ, దశరథ, అఖి, సందేష్, రఘు, చింటు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం
కనగల్ : పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా దోరెపల్లి సర్పంచ్ ఐతగోని యాదయ్యగౌడ్, వార్డు సభ్యులను బుధవారం దర్వేశిపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రమాద యశోద, వెంకట్‌రెడ్డి, ఏంరెడ్డిగూడెం సర్పంచ్ నర్సిరెడ్డి, లింగాలగూడెం సర్పంచ్ సైదులు, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వంగూరి శంకరయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు సన్మానం
చిట్యాల: మండలంలోని పేరేపల్లి, వనిపాకల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి, పిట్టంపల్లి గ్రామాల పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఆయా గ్రామస్తులు, నాయకులు బుధవారం సన్మానం చేశారు. పేరేపల్లిలో జరిగిన పాలకవర్గ సన్మానం కార్యక్రమంలో చిట్యాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అంతటి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు, అధికారులకు, ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వనిపాకల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి, పిట్టంపల్లి సర్పంచ్‌లు మేడి లింగమ్మ నర్సింహ, రత్నం పుష్ప నర్సింహ, బుర్రి రవీందర్ రెడ్డి, వీసం బాబు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగియనుండడంతో మండలంలోని అడ్లూరు, గురుజాల, మాధారంకలాన్, తక్కెళ్ళపహాడ్, భైరవునిబండ గ్రామాలతోపాటూ పలు గ్రామాల పాలకవర్గానికి బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బోడ నర్సయ్య, గుండా శ్రీనివాసులు, జేరిపోతుల మంజులచంద్రమౌళి, వేల్పుల స్వప్ననరేందర్, దండ రేణుకఅశోక్‌రెడ్డిలతోపాటూ పలువురు ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మోహన్‌రెడ్డి

మర్రిగూడ: తమ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం మర్రిగూడ హైస్కూల్‌లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలికలపై వివక్షత రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కోరారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చింతపల్లి సీడీపీఓ లావణ్యకుమారి, సర్పంచ్ నల్ల యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మిర్యాల పద్మ, ముమ్మడి యశోద, అంగన్‌వాడీ టీచర్లు ఉమా, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక


అమరవీరుల స్థూపం వద్ద ఫొటోగ్రాఫర్లు


కంభంపాటి రవి అధ్యక్షుడు


జనార్దన్ ప్రధాన కార్యదర్శి

నల్లగొండ: పట్టణ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంభంపాటి రవి, ప్రధాన కార్యదర్శిగా దాసపతి జనార్దన్ ఎన్నికయ్యారు. అనంతరం విజయం సాధించినవారు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఫొటోగ్రాఫర్లు పెరిక నాగరాజు, రామరాజు గోపి, రూపేందర్, సామల వెంకటేష్, కలగోని ధనుంజయగౌడ్, మామిడి సాయి, చింతల చైతన్య, కలగోని కొండలు, కొప్పుల సుధాకర్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి విరాళం

శాలిగౌరారం: మండలంలోని గురుజాల గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రానికి దాతలు సామగ్రి విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన గుండా లింగయ్య మనుమలు జగిని పెదసోమయ్య, జగిని చినసోమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు జగిని రామ్మూర్తి–లీలావతి, చంద్రశేఖర్–ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు–మాధవి, సోమశేఖర్–విజయలక్ష్మి, ప్రవీణ్‌కుమార్–రాధ, ఊటుకురి రామలీల–దయాకర్, శివకోటి శ్రీదేవి–శ్రీనివాసులు, కొరివి అనంతలక్ష్మిలు రూ.3 లక్షల విలువైన వైద్య సామగ్రి బెడ్స్, వీల్‌చైర్, చైర్లు, ఫ్రిజ్, ఇతర సామగ్రిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గురుజాల సర్పంచ్ గుండా శ్రీనివాసులు, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, సిబ్బంది, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల: కాలుష్యకారక రసాయన పరిశ్రమలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి, పేరేపల్లి, ఏపూరు గ్రామాల పరిధిలో గల రసాయన పరిశ్రమలు వదులుతున్న విష వాయువులు, రసాయన వ్యర్థాలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రసాయన వ్యర్థాలను తీసుకువచ్చి గ్రామాల్లోని చెరువుల్లో, రోడ్ల పక్కన, చెట్ల మొదల్లో వదిలి వెళుతున్నారని అన్నారు. కాలుష్య వ్యర్థాలను వదిలి వెళుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గీతా పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సీమ అంజయ్య, అంజయ్య, బక్క పోశెట్టి, రాములు, జిల్లా లింగస్వామి, రాజు, రత్నం పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ ఉపాధ్యక్షుడిగా సైదులుయాదవ్

రామగిరి(నల్లగొండ): తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన అర్థశాస్త్ర అధ్యాపకుడు జి.సైదులుయాదవ్ నియమితులయ్యారు. బుధవారం సైదులుయాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం, అసోసియేట్ అధ్యక్షుడు కొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా నర్సింహ, జిల్లా అధ్యక్షుడు జెల్లల శ్రీనివాస్, కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ మునావర్ అమీనా సన్మానించారు.


సైదులును సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు